SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 154 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | ఆదివారం 23-08-2026

## కుమారుడు దేవాన్ష్‌తో
# ప్రతి ఆదివారం క్రికెట్ ఆడతా

### మాకు అంతకంటే ఎక్కువ టైమ్ ఇవ్వరు

- విశాఖ చంద్రంపాలెం స్కూల్లో రూ. 6.48 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం
- కొత్తగా నిర్మించిన క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టుల ప్రారంభోత్సవం
- విద్యార్థులతో కలిసి సరదాగా వాలీబాల్, బాస్కెట్‌బాల్ ఆడిన మంత్రి
- ఈ పాఠశాలకు రావడం ఇది మూడోసారని, ప్రతిసారీ వర్షం పడుతుందని వ్యాఖ్య



రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. తనకు క్రికెట్ అంటే మిగతా 2లో

## ప్రజల భూములు కబ్జా చేసే హక్కు ఎవరిచ్చారు



రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ధ్వజం

నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30% కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారని తెలిపారు.

నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ మిగతా 2లో

## 17.29 లక్షల అనుమానాస్పద
# ఓట్లపై అప్రమత్తంగా ఉండాలి

### 'సర్'లో ఈ నాలుగైదు రోజులే కీలకం

- అర్హులైన ఓట్లు తొలగిపోకుండా చూసుకోండి
- పార్టీ శ్రేణులకు వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి దిశానిర్దేశం
- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణల ప్రక్రియ(సర్)పై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి దిశానిర్దేశం చేశారు.



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణల ప్రక్రియ(సర్)పై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి దిశానిర్దేశం చేశారు. పార్టీ ప్రాంతీయ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ సమన్వయకర్తలు, మిగతా 2లో

## 'పరిశ్రమలను భయపెట్టి తరిమేస్తున్నారు'



- కూటమి నేతల కప్పం డిమాండ్లతో పారిశ్రామిక రంగం కుదేలు
- వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ ఫైర్
- రాష్ట్రంలో వెన్నుపోటు కూటమి వేధింపులు, కప్పం డిమాండ్ల వల్లే ఆంధ్రప్రదేశ్ నుంచి పరిశ్రమలు వరుసపెట్టి పక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మిగతా 2లో

## నేను శంకుస్థాపన చేశా..
# నేనే ప్రారంభిస్తున్నా

### మెగా డీఎస్సీపై విమర్శలను తిప్పికొట్టిన సీఎం చంద్రబాబు

- ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్ కు సర్టిఫికెట్లు తీసుకురాకపోతే అది ఎవరితప్పు?
- గత ప్రభుత్వంలో గ్రూప్ 1 పేపర్లు ప్లంబర్లతో దిద్దించారని ఆరోపణ
- రాజకీయ చెత్తను కూడా శుభ్రం చేయాలని ప్రజలకు పిలుపు
- గొడ్డలి పార్టీ పాలనలో నకిలీ మద్యంతో 30 వేల మంది చనిపోయారన్న సీఎం
- ఉత్తరాంధ్రను ఇండస్ట్రియల్ కారిడార్‌గా మారుస్తామని హామీ
- మూడు దశాబ్దాల కల వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభానికి సిద్ధం
- ఆగస్టు 31న ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు సీఎం వెల్లడి
- కూటమి ప్రభుత్వం 48 రోజుల్లో నిర్వాసితులకు రూ.768 కోట్ల పరిహారం చెల్లింపు



మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ చేస్తున్న విమర్శలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. డీఎస్సీలో ఒక్క శాతం కూడా అవినీతి జరగలేదని, మిగతా 2లో

## అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించం



- గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం శనివారం కుప్పకూలింది.
- ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలియడంతో అక్కడకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేరుకుని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు.
- అంజయ్యనగర్‌లోని అక్రమ నిర్మాణాలన్నీ తొలగిస్తామని స్పష్టం చేశారు. మిగతా 2లో

## యుద్ధానికి ముగింపు పలుకుదాం.. ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడి సందేశం

- శక్తిమంతంగా, గౌరవంగా ఉన్నప్పుడే ముగించడం మేలని వ్యాఖ్య
- అమెరికాను ప్రపంచమంతా ద్వేషిస్తోందన్న పెజెష్కియాన్
- కొనసాగుతున్న ప్రతిష్టంభన.. మధ్యవర్తిత్వం చేస్తున్న ఒమన్



అమెరికాతో నెలల తరబడి కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలని ఇరాన్ పిలుపునిచ్చింది. తాము శక్తిమంతమైన, మిగతా 2లో

## సంస్కరణలే ప్రభుత్వ లక్ష్యం

- అంతరిక్ష స్టార్టప్‌లకు అండదండలు
- అన్ని రంగాల్లోనూ సంస్కరణలు చేపట్టడం తన ప్రభుత్వ లక్ష్యమని, వృద్ధి వేగాన్ని నిలకడగా కొనసాగించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.
- ఢిల్లీలో ఎకనామిక్స్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్ సదస్సులో ఆయన ప్రసంగించారు.



న్యూఢిల్లీ: అన్ని రంగాల్లోనూ సంస్కరణలు చేపట్టడం తన ప్రభుత్వ లక్ష్యమని, వృద్ధి వేగాన్ని నిలకడగా కొనసాగించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీలో ఎకనామిక్స్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్ సదస్సులో ఆయన ప్రసంగించారు. మిగతా 2లో

## సీఎం 'విదేశీ' అనుమతులపై కాంగ్రెస్‌ది అనవసర రాజకీయం



- సీఎం అమెరికా పర్యటనకు విదేశాంగ మంత్రిత్వ శాఖ పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు హితవు పలికారు.
- ఈ పర్యటన నిరాకరణ వెనక ఎలాంటి రాజకీయ కోణం లేదని స్పష్టంచేశారు.
- సీఎం ప్రతినిధి బృందానికి పెట్టుబడుల సమావేశాలకు వెళ్లేందుకు అనుమతులిచ్చినా రాద్ధాంతం చేయడం సరికాదన్నారు.

సీఎం అమెరికా పర్యటనకు విదేశాంగ మంత్రిత్వ శాఖ పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు హితవు పలికారు. ఈ పర్యటన నిరాకరణ వెనక ఎలాంటి రాజకీయ కోణం లేదని స్పష్టంచేశారు. సీఎం ప్రతినిధి బృందానికి పెట్టుబడుల సమావేశాలకు వెళ్లేందుకు అనుమతులిచ్చినా రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. బీజేపీ కార్యాలయంలో రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ మిగతా 2లో

## హైదరాబాద్‌ను పరిశోధనల
# కేంద్రంగా తీర్చిదిద్దాలి


### తెలంగాణ రైజింగ్ లక్ష్యానికి బలం

- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు: సీఎం రేవంత్
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందాన్ని ఆహ్వానించింది.
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఈ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులతో తెలంగాణలో విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై విస్తృతంగా చర్చించింది.
- సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు, ఎక్స్అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్ పాల్గొన్నారు.



హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందాన్ని ఆహ్వానించింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత రెడ్డి నేతృత్వంలోని ఈ ప్రతినిధి బృందం కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులతో తెలంగాణలో విద్య, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై విస్తృతంగా చర్చించింది. సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు, ఎక్స్అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్ పాల్గొన్నారు. మిగతా 2లో

## ఆనాడు వివేకా హత్య కేసుపై సీబీఐ దర్యాప్తు ఎందుకు వద్దన్నావ్..?



- నీకు సీబీఐపై నమ్మకం ఉందా..?
- జగన్ పై మంత్రి సవిత నిలదీత
- చెల్లెలు సునీత డిమాండ్ ను కూడా పట్టించుకోలేదు కదా...
- నీతీరు దొంగే దొంగ అన్నట్లుంది...
- గ్రూప్ 1 మూల్యాంకనం అక్రమాలు బయటపడడంతో డైవర్షన్ రాజకీయాలు
- అసెంబ్లీలో చర్చకు ఎందుకు రాలేదు...?

గ్రూప్ 1 లో జరిగిన అక్రమాలపై బయటకు పొక్కడంతో మెగా డీఎస్సీ నిర్వహణపై జగన్ దొంగే దొంగ అన్నట్లు ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. మెగా డీఎస్సీ అభ్యర్థుల ఆత్మగౌరవం దెబ్బతినేలా మాట్లాడుతున్న జగన్ కు చట్టాలపైనా, సీబీఐపైనా నమ్మకం ఉందా..? అని ప్రశ్నించారు. డీఎస్సీలోపై తప్పుడు ఆరోపణలు మిగతా 2లో

## యుద్ధానికి ముగింపు పలుకుదాం.. ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడి సందేశం

గౌరవప్రదమైన స్థితిలో ఉన్నప్పుడే యుద్ధాన్ని ముగించడం మేలని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "మనం శక్తిమంతంగా, గౌరవంగా ఉన్న ఈ సమయంలోనే యుద్ధానికి ముగింపు పలకడం ఉత్తమం" అని పెజెష్కియాన్ అన్నారు. ఈ పోరాటంలో ఇరాన్ విజయం సాధించిందని ప్రపంచం గుర్తించిందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించి అమెరికా పాఠశాలలు, ఆసుపత్రులపై దాడులు చేస్తోందని, అందుకే ప్రపంచవ్యాప్తంగా అమెరికా పట్ల ద్వేషం పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ ఏడాది ఆరంభంలో అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులతో ప్రారంభమైన ఈ సంఘర్షణ, ప్రస్తుతం ప్రతిష్ఠంభనలో కొనసాగుతోంది. హర్మూజ్ జలసంధిలో ఇబ్బందులు, అమెరికా నౌకాదళ దిగ్బంధనం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. మరోవైపు, వాషింగ్టన్ ఆర్థిక ఒత్తిడిని తీవ్రతరం చేస్తూ కొత్త ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది. చర్చలకు మార్గం సుగమం చేసేందుకు ఒమన్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు కొనసాగిస్తోంది. జూన్‌లో అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందంలో ఇరాన్ లొంగిపోయినట్లు ఎలాంటి నిబంధనలు లేవని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులకు తలొగ్గేది లేదని, అవసరమైతే గట్టిగా బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. దేశంలో ఆర్థిక ఒత్తిళ్లు, అంతర్జాతీయంగా ఒంటరితనం పెరుగుతున్న నేపథ్యంలో, శక్తిమంతమైన స్థితి నుంచే తాము శాంతి చర్చలకు సిద్ధమనే సంకేతాలు పంపేందుకే టెహ్రాన్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

## సంస్కరణలే ప్రభుత్వ లక్ష్యం

దేశంలో రాజకీయ స్థిరత్వం, ప్రభుత్వ విధానాల్లో కొనసాగింపు ఉన్నాయని చెప్పారు. ప్రపంచం భారత్‌ను ఒక ఆశాకిరణంగా చూస్తోందని పేర్కొన్నారు. వనరులను ఆయుధాలుగా మారుస్తుండటంతో వృద్ధికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా అనేక ఆందోళనలు ఉన్నప్పటికీ, భారత్ మాత్రం వృద్ధికి సంబంధించి ఒక ఆశాకిరణంగా కనిపిస్తోందని స్పష్టంచేశారు. సంస్కరణల విషయంలో ఎన్డీయే ప్రభుత్వానికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఉందన్నారు. తమ ప్రభుత్వం అధిక ఉత్పత్తికి ప్రోత్సాహకాలతో తగిన గుర్తింపునిస్తోందని వివరించారు. ప్రజలను కొరతలో ఉంచి, కనీస అవసరాల కోసం కూడా ప్రభుత్వం ముందు వేడుకునేలా చేయడం గత ప్రభుత్వాల విధానమని నరేంద్ర మోదీ ఆరోపించారు. గత ప్రభుత్వాల లైసెన్స్ రాజ్ విధానం నిరుద్యోగ భారాన్ని పెంచేదిగా ఉండేదని గుర్తుచేశారు. కానీ తన ప్రభుత్వం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక విధానంతో కొత్త అవకాశాలను సృష్టిస్తోందని వెల్లడించారు. తాము కేవలం నిబంధనలను మాత్రమే మార్చడం లేదని, నిబంధనలకు సంబంధించిన మొత్తం విధానాన్నే మారుస్తున్నామని వివరించారు. స్పేస్ స్టార్టప్‌లకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆయా స్టార్టప్‌లను నిర్వహించే యువ పారిశ్రామికవేత్తలను మరింత ప్రోత్సహిస్తామని ప్రకటించారు. వ్యవసాయం, పశుసంపద, పాడి, పర్యావ రణం, ప్రజల దైనందిన జీవితాలను ప్రభా వితం చేసే రంగాల్లో అంతరిక్ష సాంకేతికతను ఎలా ఉపయోగించాలన్న దానిపై అన్వేషణ సాగించాలని వారిని కోరారు. 20 స్పేస్ స్టార్టప్‌ల వ్యవస్థాపకులు, సీఈఓలతో ప్రధాని మోదీ శుక్రవారం సమావేశమ య్యారు. అంతరిక్ష స్టార్టప్‌ల వంటి నూతన, సవాలుతో కూడిన రంగంలోకి ప్రవేశించి, రిస్కులు తీసుకుని, ప్రభుత్వ సంస్కరణల ప్రక్రియను విశ్వసించి, ప్రయత్నాలను నిలకడగా కొనసాగిస్తున్నందుకు వారిని ప్రశంసించారు.

### సీఎం 'విదేశీ' అనుమతులపై కాంగ్రెస్‌ది అనవసర రాజకీయం

రాజ్యాంగబద్ధంగా సీఎంలు లేదా మంత్రులు విదేశీ పర్యటనలకు అధికారిక ఆవశ్యకత, ఆహ్వానించిన సంస్థల నేపథ్యం, హాజరయ్యే వ్యక్తుల స్థాయి, అంతర్జాతీయ ప్రొటోకాల్, డిప్లొమాటిక్ అంశాలు, భద్రతా ఏర్పాట్లు, ఎఫ్‌సీఆర్ఏ నిబంధనలు తదితర కీలక అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారని వివరించారు. గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నపుడు అమెరికా వీసా రాకుండా కాంగ్రెస్ ఎంపీలు, నాయకులు లేఖలు రాశారని రాంచందర్‌రావు గుర్తుచేశారు. రేవంత్ పెట్టిన అప్లికేషన్‌లో ఎక్కడో లోపాలు ఉండి ఉంటాయన్నారు. బీజేపీలో చేరిన ప్రముఖ కేన్సర్ నిపుణుడు, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ పోస్ట్ గ్రాడ్యుయేట్, కేన్సర్ రిహాబిలిటేషన్ సెంటర్ నిర్వాహకుడు విజయేందర్, ఎల్బీ నగర్ మేఘనా హాస్పిటల్ చైర్మన్ ప్రమోద్, ఇతర వైద్యులను రాంచందర్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నీట్ ద్వారా ప్రవేశాలు పొందిన ఎంబీబీఎస్ విద్యార్థుల నుంచి ప్రైవేట్ మెడికల్ కాలేజీలు అక్రమంగా ఫీజులు వసూలు చేయడాన్ని ఖండించారు. ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ జోక్యం చేసుకుని విద్యార్థులకు ఫీజులు రీఫండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### ఆనాడు వివేకా హత్య కేసుపై సీబీఐ దర్యాప్తు ఎందుకు వద్దన్నావ్..?

చేయడం కాదని, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని సవాల్ చేసినా ఆయన ముఖం చాటేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. యువతకు ఉద్యోగాలే కల్పనే లక్ష్యంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఇచ్చిన మాటకు కట్టుబడి జాబ్ క్యాలెండర్ అమలు చేస్తూ, కూటమి ప్రభుత్వం ఏటా ఉద్యోగాలు భర్తీ చేస్తుందని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీలో టీచర్ పోస్టు సాధించిన పెనుకొండకు చెందిన టీచర్లు జ్యోతి, గంగాధర్ ఇళ్లకు శుక్రవారం వెళ్లి వాళ్లతో మాట్లాడారు. అనంతరం మహిళా టీచర్ జ్యోతితో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. మెగా డీఎస్సీలో ఎటువంటి అక్రమాలు జరగలేదనడానికి తన పక్కనున్న మహిళా టీచరే ఉదాహరణ అని అన్నారు. డీఎస్సీలో రెండు పోస్టులకు ఆమె క్వాలీఫై అయ్యిందన్నారు. ఆమె తమ్ముడు కూడా డీఎస్సీ అర్హత పరీక్ష రాసినా, ఉత్తీర్ణత సాధించలేకపోయారన్నారు. మెగా డీఎస్సీ పారదర్శకతను ఈ అక్కా తమ్ముడే నిదర్శనమన్నారు. జగన్ తాటాకు చప్పుళ్లకు కూటమి ప్రభుత్వం బెదిరిపోదని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు. డీఎస్సీ అంటే సీబీఎన్ అని, సీబీఎన్ అంటే డీఎస్సీ అని మంత్రి సవిత స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారి ఆధ్వర్యంలో మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలకు, భయాలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. టీచర్ల కష్టానికి దక్కిన ఈ విజయం వారికి గర్వకారణమని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. తన హయాంలో జరిగిన గ్రూప్ 1 పరీక్షల్లో మూల్యాంకనంలో జరిగిన తప్పిదాల నుంచి బయటపడడానికి జగన్ మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. దొంగే దొంగ అన్నట్లు మెగా డీఎస్సీపై జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. భర్త, పిల్లలకు, కుటుంబానికి దూరంగా ఉంటూ, అనంతపురంలో మెగా డీఎస్సీపై శిక్షణ పొందారన్నారు.

## 'పరిశ్రమలను భయపెట్టి తరిమేస్తున్నారు'

తాడేపల్లి: రాష్ట్రంలో వెన్నుపోటు కూటమి వేధింపులు, కప్పం డిమాండ్ల వల్లే ఆంధ్రప్రదేశ్ నుంచి పరిశ్రమలు వరుసపెట్టి పక్క రాష్ట్రాలకు పారిపోతున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక రంగం తీవ్ర సంక్షోభంలో పడిందని విమర్శించారు. కొత్త పరిశ్రమలు రావడం మాట అటుంచితే, ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన సంస్థలు కూడా రాష్ట్రం విడిచి వెళ్లిపోతున్నాయని ఆరోపించారు. రూ.6,675 కోట్ల పెట్టుబడితో నెల్లూరులో ఏర్పాటు కావాల్సిన టాటా పవర్ ప్రాజెక్ట్ ఒడిశాకు వెళ్లిపోయిందని, రూ.3,538 కోట్ల పెట్టుబడితో నాయుడుపేటలో ఏర్పాటు కావాల్సిన వెబ్‌సోల్ ప్రాజెక్ట్ వెస్ట్ బెంగాల్‌కు వెళ్లిపోయిందని అన్నారు. ఈ సంస్థలు ఎందుకు రాష్ట్రం విడిచి వెళ్లిపోయాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు వచ్చాయని ప్రభుత్వం ప్రచారం చేస్తోందని, అయితే ఆ పెట్టుబడులు ఎక్కడ వచ్చాయో, ఏ పరిశ్రమలు ఏర్పాటయ్యాయో, 20 లక్షల ఉద్యోగాలు ఎవరికి ఇచ్చారో పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని పుత్తా శివశంకర్ సవాల్ చేశారు. పూర్తి వివరాలు ఇవ్వలేకపోతే కనీసం 10 శాతం ఉద్యోగాల వివరాలైనా వెల్లడించాలని పుత్తా శివశంకర్ డిమాండ్ చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే...గత వైఎస్ జగన్ గారి హయాంలో అనకాపల్లిలో కోకాకోలా సంస్థకు, సత్యసాయి జిల్లాలో ఈవీ వాహనాల తయారీ సంస్థ ఆజాద్ మొబిలిటీకి కేటాయించిన భూములను ఈ ప్రభుత్వం అకారణంగా వెనక్కి లాక్కుని ఆ సంస్థలను తరిమేసింది. అనంతపురం జిల్లాలో జిన్నా ప్రెసిడెన్స్, అనకాపల్లిలో జూపిటర్ ప్రాజెక్టు భూములను కూడా రద్దు చేసి వేల మంది ఉపాధికి గండికొట్టారు. మరోవైపు రాయలసీమలో అల్ట్రాటెక్, దాల్మియా, భారతీ తదితర సిమెంట్ పరిశ్రమల వద్ద టీడీపీ నేతలు ట్రాన్స్‌పోర్ట్, బూడిద కాంట్రాక్టుల కోసం తీవ్ర బెదిరింపులకు పాల్పడుతూ పారిశ్రామికవేత్తలను భయాందోళనలకు గురిచేస్తున్నారు.

## అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించం

గచ్చిబౌలిలోని అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం శనివారం కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన విషయం తెలియడంతో అక్కడకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేరుకుని ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అంజయ్యనగర్‌లోని అక్రమ నిర్మాణాలన్నీ తొలగిస్తామని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలపై ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఘటనాస్థలి పక్కన భవనాల వారు ఖాళీ చేసి వెళ్లాలని రంగనాథ్ ఆదేశించారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఇద్దరు మృతిచెందారని రంగనాథ్ తెలిపారు. బిల్డింగ్ యజమాని ఇంకా అందుబాటులోకి రాలేదని అన్నారు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్‌కి కొంతమంది ఫిర్యాదు చేశారని వెల్లడించారు. గతంలో హైడ్రాకు ఈ బిల్డింగ్ నిర్మాణంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. ఏడు అంతస్తులు, ఒక పెంట్ హౌస్ మొత్తం ఎనిమిది అంతస్తుల బిల్డింగ్‌ను నిర్మిస్తున్నారని వివరించారు. నాలాను అతిక్రమించి ఈ బిల్డింగ్ నిర్మాణం జరుగుతోందని రంగనాథ్ అన్నారు. చుట్టుపక్కల ఉన్న భవనాలను పరిశీలించి త్వరలోనే కూల్చివేస్తామని తెలిపారు. బిల్డర్ సాజిద్ 50 గజాల్లో భవనాలు కట్టి హాస్టళ్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. సాజిద్ పరారీలో ఉన్నారని చెప్పారు. 50 గజాల్లో ఈ బిల్డింగ్ నిర్మించారని వెల్లడించారు. హాస్టల్ బిల్డింగులను నిర్మించి.... రెంట్‌కు ఇస్తుంటాడని చెప్పారు. హైడ్రా ఈ ఘటన సహాయక చర్యల్లో పాల్గొంటుందని.... ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. శిథిలాల కింద అదృష్టవశాత్తూ ఇంకెవరూ ఉండకపోవచ్చని భావిస్తున్నామని రంగనాథ్ పేర్కొన్నారు. గతంలోనే ఈ నిర్మాణాలపై తమకు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

## హైదరాబాద్‌ను పరిశోధనల కేంద్రంగా తీర్చిదిద్దాలి

ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను కేంబ్రిడ్జ్ ప్రతినిధులకు వివరించారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌లో భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మార్కెటింగ్ చైర్ ప్రొఫెసర్ జైదీప్ ప్రభు, అదే సంస్థకు చెందిన ప్రొఫెసర్ వెంకట సిరీష్ గండికోట, 'ఫ్రుగల్ ఏఐ' కో-చైర్ తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న అవకాశాలపై వారు ప్రత్యేకంగా సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించడం, సంయుక్తంగా పరిశోధనలు చేపట్టడం, యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకరించడం వంటి అంశాల్లో భాగస్వామ్యానికి ఒక స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొంది ంచుకోవాల ని ఇరు వర్గాలు అంగీకరించాయి. ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంతో తెలంగాణ భాగస్వామ్యానికి ఈ చర్చలు కొత్త మార్గం చూపనున్నాయి. హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న 'తెలంగాణ రైజింగ్ ' లక్ష్యానికి ఈ సమావేశం మరింత బలం చేకూర్చనుంది .లండన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్, లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. లైఫ్ సైన్సెస్, టెక్నాలజీ, క్రీడలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థకు సంబంధించి తెలంగాణతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి లివర్‌పూల్ ఆసక్తి చూపింది. ఈ భాగస్వామ్యాన్ని అధికారికంగా ఖరారు చేయడానికి లివర్‌పూల్ ప్రతినిధి బృందం అక్టోబర్‌లో హైదరాబాద్‌ను సందర్శించనుంది. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో ఎడ్యుకేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్‌లు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లండన్ కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రతినిధులను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఇవాళ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం విద్యావేత్తల బృందంతో సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా తెలంగాణలో విద్యా, పరిశోధన రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై యూనివర్సిటీ ప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా యువ పారిశ్రామి కవేత్తలకు ఇంక్యుబేషన్, స్టార్టప్‌ల అభివృద్ధిలో భాగస్వామ్యం కోరారు. స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందిం చుకోవాలని ఇరు వర్గాల నిర్ణయం తీసుకున్నాయి. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా సంస్థలకు హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా సీఎం కేంబ్రిడ్జ్ ప్రతినిధులకు వివరించారు.

## నేను శంకుస్థాపన చేశా.. నేనే ప్రారంభిస్తున్నా

జరగనివ్వబోమని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియకు బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 సర్వీస్ పరీక్షల మూల్యాంకనంలో భారీ అవకతవకలు జరిగాయని, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, ఇంట్లో పనిచేసేవారితో సమాధాన పత్రాలు దిద్దించిన వాస్తవాలు వెలుగు చూస్తుండటంతో, ఇప్పుడు డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని అలమండ కోడూరులో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి 300 పిటిషన్లు వేశారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగాలు ఇస్తుంటే, ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. ర్యాంక్ వచ్చిన వ్యక్తి వెరిఫికేషన్‌కు సర్టిఫికెట్లు తేకపోతే అదెవరి తప్పు? క్రీడా కోటాను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచి ఉద్యోగాలిస్తే, ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారమే క్రీడాకారులకు ప్రాధాన్యం ఇచ్చాం. ఎవరో ఎక్కడో డబ్బులు అడిగారని మొత్తం డీఎస్సీకి అంటగట్టడం దుర్మార్గం. గొడ్డలి పార్టీ అధినేత పీఏ వందల కోట్లు సంపాదించారు, దాని గురించి ఎవరూ మాట్లాడరేం?" అని నిలదీశారు. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఐదేళ్ల పాటు గొడ్డలి పార్టీ విధ్వంసాలు, నేరాలు, ఘోరాలనే నమ్ముకుంది. వారి హయాంలో సరఫరా చేసిన నకిలీ మద్యం కారణంగా రాష్ట్రంలో సుమారు 30 వేల మంది అనారోగ్యంతో చనిపోయారు. కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి, తమకు నచ్చని వారి భూములను 22ఏ జాబితాలో పెట్టారు. ఆ దుర్మార్గాలను సరిదిద్దడానికే మాకు మూడేళ్ల సమయం పడుతోంది. ఇప్పుడు మేం ప్రతి నెలా 9వ తేదీన 'మీ భూమి-మీ హక్కు' పేరుతో రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నాం. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించారు. ఉపాధ్యాయులను అగౌరవపరిచారు" అని చంద్రబాబు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రెండింతల సంక్షేమం అందిస్తూనే అభివృద్ధి పనులు చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "గత పాలకులు సంక్షేమం ఇస్తున్నామని చెప్పి రోడ్లు కూడా వేయలేదు. మేము అధికారంలోకి వచ్చాక రోడ్ల రూపురేఖలు మార్చాం. ప్రజలు ఈ చెత్తతో పాటు రాజకీయ చెత్తను కూడా కడిగేయాలి. ఎన్నికల్లో డబ్బు ప్రభావం లేకుండా చేయాల్సిన బాధ్యత ప్రజలదే. అప్పుడే రాజకీయ నేతలూ తప్పులు చేయరు" అని పిలుపునిచ్చారు. 'దీపం 2.0' ద్వారా నాలుగు నెలలకు ఒకసారి మూడు గ్యాస్ సిలిండర్ల డబ్బులను ఆడబిడ్డల ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో ఇప్పుడు ప్రైవేటు నుంచి ప్రభుత్వ స్కూళ్లకు విద్యార్థులు వస్తున్నారని, ప్రపంచాన్ని జయించే విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి మన ఉపాధ్యాయులకు ఉందని అన్నారు. ప్రతి గ్రామం 'జీరో వేస్ట్' గ్రామంగా మారాలని ఆకాంక్షించారు. "రెండేళ్లలో రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశాం. చెత్త నుంచి గ్యాస్, ఎరువులు తయారు చేస్తున్నాం. స్వచ్ఛ రథాల ద్వారా చెత్త సేకరించి, నిత్యావసర సరుకులు అందిస్తున్నాం. 'స్వయం' పేరుతో డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం" అని వివరించారు. ఈ సందర్భంగా పలు హామీలు ఇచ్చారు. 30 ఏళ్ల క్రితం ప్రారంభించిన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31న ప్రారంభిస్తున్నామన్నారు. వచ్చే నెలలోనే పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరందిస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్రను పారిశ్రామిక కారిడార్‌గా తీర్చిదిద్దుతామని, 10 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ నిర్మిస్తామని చెప్పారు. స్థానిక యువతకు స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేసి నైపుణ్యాలు అందిస్తామన్నారు. రూ.29 కోట్లతో ఎన్టీఆర్ రిజర్వాయర్ పనులు, రైవాడ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు మంచి చెడులను విశ్లేషించి, మంచి ప్రభుత్వాన్ని ప్రోత్సహించాలని కోరారు. మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల మూడు దశాబ్దాల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఆగస్టు 31వ తేదీన ప్రారంభించి నీటిని విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు మూడో విడత పరిహారంగా రూ.250 కోట్ల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 48 రోజుల్లోనే వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు రికార్డు స్థాయిలో పరిహారం అందించింది. మూడు విడతల్లో మొత్తం 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. తొలి విడతలో 2,557 కుటుంబాలకు రూ.318 కోట్లు, రెండో విడతలో 1,622 కుటుంబాలకు రూ.200 కోట్లు అందించగా, శుక్రవారం మూడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్లు సీఎం చేతుల మీదుగా అందజేశారు. నిర్వాసితులకు ఇంకా రూ.132 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టు తొలిదశ పూర్తయితే 1.19 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, సుమారు 4 లక్షల మందికి తాగునీరు అందుబాటులోకి వస్తుంది.

## కుమారుడు దేవాన్ష్‌తో ప్రతి ఆదివారం క్రికెట్ ఆడతా

చాలా ఇష్టమని, ప్రతి ఆదివారం తన కుమారుడు దేవాన్ష్‌తో కలిసి రెండు, మూడు గంటల పాటు తప్పనిసరిగా క్రికెట్ ఆడతానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు అంతకంటే ఎక్కువ సమయం ఇవ్వరంటూ ఆయన సరదాగా వ్యాఖ్యానించడంతో అక్కడ నవ్వులు విరిసాయి. విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం నియోజకవర్గంలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ తన క్రికెట్ ఇష్టాన్ని బయటపెట్టారు. ఈ పర్యటనలో భాగంగా పాఠశాలలో రూ. 6.48 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన పునర్‌నిర్మాణ, అభివృద్ధి పనులను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఇందులో భాగంగా కొత్తగా నిర్మించిన క్రికెట్ గ్రౌండ్, వాలీబాల్ కోర్ట్, బాస్కెట్‌బాల్ కోర్ట్, వాకింగ్ ట్రాక్‌తో పాటు ఆర్వో వాటర్ ప్లాంట్‌ను కూడా ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు, జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవాల అనంతరం మంత్రి లోకేశ్ విద్యార్థులతో కలిసిపోయారు. వారితో కలిసి సరదాగా వాలీబాల్, బాస్కెట్‌బాల్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు. ఈ పాఠశాలకు రావడం ఇది మూడోసారని, వచ్చిన ప్రతిసారీ భారీ వర్షం కురుస్తుందని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "ఈ స్కూల్ పేరు వింటేనే నాకు వాన గుర్తొస్తుంది. నా నియోజకవర్గం మంగళగిరిలోని స్కూల్‌కు కూడా నేను మూడుసార్లు వెళ్లలేదు" అని ఆయన అనడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి రాక సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. టీడీపీ నియోజకవర్గ కేడర్ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి ఎలా అయ్యారో తనకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. 'గొడ్డలి పార్టీ' చెప్పేది ఒకటి.. చేసేది మరొకటని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ శ్రేణుల్లో చాలామందిపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించిన లోకేశ్.. ఎక్కడెక్కడ అక్రమ కేసులు నమోదు చేశారో వాటన్నింటినీ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు వైసీపీ ప్రయత్నాలు చేస్తోందని, అయితే టీడీపీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 'రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది' అని వ్యాఖ్యానించారు. మూడు పర్యాయాల పాటు టీడీపీ అధికారంలో ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కేడర్ సమావేశం అనంతరం 2023-24 సంవత్సరంలో 'భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఉత్తమ పనితీరు కనబరిచిన 100 మంది టీడీపీ కార్యకర్తలకు నారా లోకేశ్ ప్రశంసాపత్రాలు అందజేశారు.

## 17.29 లక్షల అనుమానాస్పద ఓట్లపై అప్రమత్తంగా ఉండాలి

అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు, పార్లమెంట్ పరిశీలకులు, రాష్ట్ర స్థాయి సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్న నేతలు, అసెంబ్లీ పరిశీలకులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ, 'సర్‌లో ఈ నాలుగైదు రోజులే కీలకం. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలుకు నెలాఖరు వరకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉన్నందున పార్టీ యంత్రాంగం వేగంగా పనిచేయాలి. అర్హులైన ఓట్లు తొలగిపోకుండా చూసుకోవాలి. అభ్యంతరాలకు రసీదులు తీసుకుని రికార్డుగా భద్రపరచుకునేలా ఓటర్లను చైతన్యవంతులను చేయాలి. సర్‌లో రెండో విడత కార్యక్రమం దాదాపు పూర్తవుతున్నందున మ్యాపింగ్, నాన్ మ్యాపింగ్, గైర్హాజరు, చిరునామా మార్పులు, డూప్లికేట్, మరణించిన ఓటర్ల సమాచారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నాలుగైదు నెలలుగా బూత్ స్థాయిలో బీఎల్ఏలు చురుకుగా పనిచేయడం వల్ల అర్హులైన ఓట్లు తొలగిపోకుండా చర్యలు తీసుకోవడంలో మంచి పురోగతి సాధించాం. ఓటర్ల సంఖ్య 4.16 కోట్ల నుంచి 3.71 కోట్లకు తగ్గిన నేపథ్యంలో తొలగింపుల వివరాలను పార్టీ శ్రేణులు నిశితంగా పరిశీలించాలి. ఇప్పటికే వచ్చి న 44 లక్షల నోటీసుల్లో అనుమానాస్పద అంశాలను గుర్తించి, ప్రతి ఓటు స్థాయిలో పరిశీలన జరపడం అత్యంత కీలకం. అర్హులైన ఓట్లు తొలగించే పరిస్థితి ఉంటే సంబంధిత ఫారాలను సమర్పించి వాటిని తిరిగి జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలి. డూప్లికేట్ లేదా బోగస్ ఓట్లుగా భావించిన వాటిపై అవసరమైన అభ్యంతరాలను సమర్పించాలి. పార్టీ స్థాయిలో ప్రత్యేకంగా గుర్తించిన సుమారు 17.29 లక్షల అనుమానాస్పద డూప్లికేట్ ఓట్లను బూత్ స్థాయిలో పరిశీలించాలి. ఆగస్టు 27, 28 తేదీల నాటికి ప్రధాన ప్రక్రియను పూర్తి చేసి, నెలాఖరు చివరి రెండు రోజుల్లో తుది పరిశీలనకు అవకాశం ఉండేలా ప్రణాళిక రూపొందించుకోవాలి' అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై పార్టీ న్యాయపరమైన చర్యలు తీసుకుంటోందని, పార్టీ ఎన్నికలకు ఎప్పుడైనా సిద్ధంగా ఉండేలా శ్రేణులు సన్నద్ధంగా ఉండాలని సజ్జల సూచించారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ ఆగస్టు 25న కోఆర్డినేటర్ల సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆ సమావేశంలో ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు. ప్రాంతీయ కో-ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ సమన్వయకర్తలు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు, పార్లమెంట్ పరిశీలకులు, రాష్ట్ర స్థాయి సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్న నేతలు, అసెంబ్లీ పరిశీలకులతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి టెలీ కాన్ఫరెన్స్. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. ముందుగా ఎమ్మెల్సీ శ్రీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడగా, అనంతరం శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సర్‌లో రెండో విడత కార్యక్రమం దాదాపు పూర్తవుతున్నందున మ్యాపింగ్, నాన్-మ్యాపింగ్, గైర్హాజరు, చిరునామా మార్పులు, డూప్లికేట్, మరణించిన ఓటర్లకు సంబంధించిన సమాచారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. అభ్యంత రాలు, క్లెయిమ్స్ దాఖలు చేసేందుకు నెలాఖరు వరకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉన్నందున పార్టీ యంత్రాంగం వేగంగా పనిచేయాలని స్పష్టం చేశారు. గత నాలుగైదు నెలలుగా బూత్ స్థాయిలో బీఎల్ఏలు చురుకుగా పనిచేయడం వల్ల అర్హులైన ఓట్లు తొలగిపోకుండా చర్యలు తీసుకోవడంలో మంచి పురోగతి సాధించామని చెప్పారు.

## ప్రజల భూములు కబ్జా చేసే హక్కు ఎవరిచ్చారు

లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30% కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది 22ఏ బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసిందని అన్నారు. కార్యనిర్వాహక ప్రభుత్వ సేవలను తెలుసుకోవడంసర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గమని హరీశ్‌రావు మండిపడ్డారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఇల్లు అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే.. ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందన్న విషయం తెలియడంతో కాలనీ వాసులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమీషన్లు దండుకునేందుకే ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా కోడై కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలకు ఇప్పుడు 22ఏ భయం చూపిస్తూ, బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునే దందాకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. దీనికి మీ సమాధానం ఏంటని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బోడుప్పల్ కాలనీ వాసులు సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాధితులందరూ అధైర్యపడవద్దు. ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా సరే మీ ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. మాటలు పక్కనబెట్టి, తక్షణమే ఆయా కాలనీలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే బాధితుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని అటవీ భూమిని ప్రతి అంగుళం పరిరక్షించేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అటవీశాఖ బృందం ఇటీవల కర్ణాటకలో పర్యటించి, అక్కడి అటవీ ఐటీ విభాగం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి, పూర్తి వివరాలతో నివేదికను అందించింది. ఆ నివేదికను పరిశీలించిన పవన్ గురువారం అధికారులకు పలు సూచనలు చేశారు. కర్ణాటకలో సత్ఫలితాలిచ్చిన పలు విధానాలను రాష్ట్రంలోనూ అమలు చేయాలని సూచించారు. అడవిలో ప్రతి అణువు పర్యవేక్షించేలా.. కొత్తగా నిర్మిస్తున్న అరణ్యారామంలో ఆధునాతన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధంచేయాలని ఆదేశించారు.

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com


## ఘనంగా అమ్మవారి గంధ మహోత్సవం



**నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, ఆగస్టు 22,(సీమకిరణం న్యూస్) :** ఏఎస్ పేటలోని ప్రముఖ ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్, అమ్మజాన్ దర్గాలోని దొరసానమ్మ అమ్మవారి గంధ మహోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రికి ఘనంగా నిర్వహించారు. గంధం మహల్ నుండి దర్గా వంశస్తుడైన ఫయాజ్ అహ్మద్ గంధపు కలశాలను గంధము సుగంధ ద్రవ్యాలతో అత్తరు పన్నీరులతో కలిపి తలపై ఉంచుకొని ఫకీరుల విన్యాసాలు, వాయిద్యాలు, మేళ తాళాలతో, భక్తి కీర్తనలతో దర్గా వద్దకు తీసుకువచ్చారు. హజరత్ అమ్మవారి సమాధులకు గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు గంధ ప్రసాదాలు పంచిపెట్టారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల నుండి భక్తులు భారీగా ఈ గంధ మహోత్సవానికి హాజరయ్యారు. ఆత్మకూరు, సంగం సిఐ లు గంగాధర్, శ్రీనివాసులు రెడ్డి, స్థానిక ఎస్ఐ జిలాని ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## వెల్దుర్తిలో ఘనంగా స్టార్ ఎగ్జిబిషన్ ప్రారంభం

కొత్త వినోద ప్రపంచం.. స్టార్ ఎగ్జిబిషన్‌తో వెల్దుర్తిలో సందడి





**వెల్దుర్తి, ఆగస్టు 21,(సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని రామళ్లకోట రోడ్డులో బీడీఆర్ వెంచర్ వద్ద ఏర్పాటు చేసిన స్టార్ ఎగ్జిబిషన్‌ను బొమ్మన దశరథ రామిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. కర్నూలు జిల్లా కేంద్రంలో లభించే వినోద సౌకర్యాల తరహాలో వెల్దుర్తి ప్రజలకు ఆహ్లాదాన్ని అందించాలనే ఉద్దేశంతో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. చిన్నారులు, యువత, కుటుంబ సభ్యులను ఆకట్టుకునేలా జాయింట్ వీల్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, వాటర్ బోట్, బౌన్సర్, కిడ్స్ కార్ రొటేటర్ తదితర వినోద పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎగ్జిబిషన్ ప్రారంభంతో రామళ్లకోట రోడ్డులో సందడి వాతావరణం నెలకొంది. వెల్దుర్తిలో ప్రత్యేకమైన వినోద, విహార ప్రదేశాలు తక్కువగా ఉండటంతో స్టార్ ఎగ్జిబిషన్ రావడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సమేతంగా వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో సరదాగా గడిపే అవకాశం లభించిందని పలువురు పేర్కొన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ ఆకట్టుకునే విధంగా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వెల్దుర్తి ప్రజలు, పరిసర ప్రాంతాల కుటుంబాలు స్టార్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి వినోదాన్ని ఆస్వాదించాలని నిర్వాహకులు కోరారు.



## దళిత మహిళకు ఆలయ ట్రస్ట్ బోర్డులో అవకాశం

శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా

ఎలకపెంట రమాదేవి




**ప్యాపిలి ఆగస్టు 22 (సీమ కిరణం న్యూస్):** బేతంచెర్ల మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ లక్ష్మీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా ప్యాపిలి మండలం వెంకటం పల్లె గ్రామానికి చెందిన శ్రీమతి ఎలకపెంట రమాదేవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దళిత మహిళకు ప్రతిష్టాత్మకమైన ఆలయ ట్రస్ట్ బోర్డులో సభ్యురాలిగా అవకాశం కల్పించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. రమాదేవి తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. రమాదేవి మాట్లాడుతూ ఆలయ ట్రస్ట్ బోర్డులో సభ్యురాలిగా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే కోట్ల జయసుధ ప్రకాష్ రెడ్డి కి, సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ద్రోణాచలం సేవా సమితి కి సన్మానం



**డోన్ టౌన్, ఆగస్టు 22,(సీమ కిరణం న్యూస్):** గుంటూరు మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ పొన్నూరు వారు ప్రగాఢ కోటయ్య కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పదవ వార్షికోత్సవ సందర్భంగా రాష్ట్ర,రాష్ట్రేతర పలు సేవా సంఘాలను సన్మానించుకున్నారు అందులో భాగంగా ద్రోణాచలం సేవా సమితి వారు చేస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలను గుర్తించి పొన్నూరు సేవా సైనికుల చేతుల మీదుగా శాలువా, మెమెంటో తో సత్కరించడం జరిగింది .ఈ కార్యక్రమం వంగవీటి ఆశా కిరణ్ అధ్యక్షతన జరిగింది .ఈ కార్యక్రమంలో ద్రోణాచలం సేవా సైనికులు షాదీఖానా రాజా, గురుస్వామి, అక్బర్ లు పాల్గొన్నారు.

# నాడులు చెదరకుండా మెదడుకు అండాదండా



మెదడులో గడ్డ అనగానే ఉలికిపడతాం. ప్రాణభయంతో వణికిపోతాం. కానీ గడ్డ ఎలాంటిదైనా, ఎంత పరిమాణంలో ఉన్నా, ఏ రకమైనా%ొ% దాన్నుంచి విముక్తి కలిగించి ప్రాణాలను తిరిగి నిలబెట్టే సురక్షితమైన, అంతిమ చికిత్స 'ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్' ఆపరేషన్. మెదడుకు సంబంధించిన గడ్డల విషయంలో ఈ సర్జరీ విధానాన్ని మించిన సమర్థమైన, ఫలవంతమైన, సురక్షితమైన చికిత్స ఇప్పటివరకు ఇంకొకటి లేదు.కిరణ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. 32 ఏండ్లు. ఆఫీసులో సహోద్యోగులతో మాట్లాడేటప్పుడు అతనికి ఉన్నట్టుండి నాలుక సహకరించడం మానేసింది. ఎందుకిలా జరుగుతుందని వైద్యులను కలిసి పరీక్షలు చేయిస్తే, మెదడులో క్యాన్సర్ గడ్డ మాటలకు సంబంధించిన నాడిని నొక్కేస్తున్నట్టు తేలింది. మెదడులో క్యాన్సర్ గడ్డ అనగానే కిరణ్ సర్జరీ గురించి ఎంతో భయపడిపోయాడు. మెదడుకు సర్జరీ అంటే ఏమైనా జరగవచ్చు. ఏమాత్రం పొరపాటు జరిగినా నాడులు దెబ్బతిని మాట పూర్తిగా పోవచ్చు. అంతకుమించిన నష్టం కూడా జరిగే ప్రమాదం ఉంది. అయితే తన భయాలన్నీ అర్థం లేనివని సర్జరీ తర్వాత కిరణ్‌కు అర్థమైంది. సర్జరీతో క్యాన్సర్ నుంచి శాశ్వత విముక్తి పొందడమే కాకుండా, మునుపటిలా ధారాళంగా మాట్లాడగలుగుతున్నాడు. మెదడులో గడ్డల చికిత్సలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ, న్యూరో నేవిగేషన్, న్యూరో మానిటరింగ్ పరికరాలు, సౌకర్యాలు, అనుభవజ్ఞులైన న్యూరో సర్జన్ డాక్టర్ల వల్లే ఇది సాధ్యపడింది. క్లిష్టమైన నాడీ విభాగానికి సంబంధించిన మెదడు సర్జరీలలో ఉపయోగించే ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ టెక్నిక్‌ల గురించి, ఈ చికిత్స ఉపయోగాల గురించి తెలుసుకోవాలి.

### మెదడులో గడ్డలు..

మెదడులో క్యాన్సర్ (మాలిగ్నెంట్) లేదా క్యాన్సర్ కాని (బినైన్) రెండు రకాల గడ్డలు తలెత్తుతూ ఉంటాయి. ఇవి ఏర్పడ్డ ప్రదేశాన్ని బట్టి అక్కడి నాడులతో సంబంధం ఉన్న అవయవాలు ప్రభావితమవుతూ ఉంటాయి. ఇలాంటప్పుడు సర్జరీతో ఆ ప్రదేశంలో గడ్డను తొలగించాలి. ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ విధానం అందుబాటులోకి రాకముందు మెదడులోని గడ్డలను తొలగించే సర్జరీ సమయంలో కేవలం కంటికి కనిపించినంత మేరకే గడ్డను తొలగించేవారు. ఆ సమయంలో అక్కడి నాడులు ఎంతమేరకు పనిచేస్తున్నాయి? వాటికి స్పందనలు ఉన్నాయా? అనే విషయాలను వైద్యులు తెలుసుకునే వీలు ఉండేది కాదు. దాంతో నాడికి నష్టం జరగకుండా గడ్డను తొలగించడం మీదే వైద్యులు దృష్టి పెట్టేవారు. ఆ జాగ్రత్తలో భాగంగా నాడికి నష్టం జరగకుండా ఉండటం కోసం తొలగించే వీలున్నా కొంత క్యాన్సర్ గడ్డను అలాగే వదిలేసి, కుట్లు వేసేవారు. అలా సర్జరీ ముగిసిన తర్వాత రేడియేషన్, కీమోథెరపీలతో క్యాన్సర్ నయం చేసేవారు. కానీ, పూర్తిగా తొలగించకుండా వదిలేసిన ఆ కొద్ది క్యాన్సర్ గడ్డ తర్వాతి కాలంలో పెరిగి సమస్యలు తెచ్చి పెడుతుంది. దీంతో రెండోసారి సర్జరీ అవసరం పడేది. అయినా కూడా పూర్తి ప్రయోజనం దక్కడం అనుమానమే.కాబట్టి, బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ సమయంలో నాడులు దెబ్బతినకుండా ఉండాలంటే క్యాన్సర్ గడ్డ చుట్టూ ఉన్న నాడులకు ఏయే అవయవాలతో సంబంధం ఉందో, ఆ అవయవాలు స్పందిస్తున్నాయా లేదా అనేది గమనిస్తూ ఉండాలి. ఉదాహరణకు, కాలుకు సంబంధించిన నాడులకు స్పందనలు ప్రసారం చేసే మెదడులోని ఓ భాగంలో గడ్డ ఏర్పడింది అనుకుందాం. ఆ ప్రదేశంలో నాడి చుట్టూ పరుచుకుని ఉన్న ఆ గడ్డను తొలగిస్తున్నప్పుడు మెదడు నుంచి ఆ నాడికి సంకేతాలు అందుతున్నాయో, లేదో గమనిస్తూ సర్జరీ చేయవలసి ఉంటుంది. ఇలాంటి వీలు ఉంటేనే వైద్యులు గడ్డను నూటికి నూరు శాతం తొలగించగలుగుతారు. ఇందుకు ఇంట్రా ఆపరేటివ్ సర్జరీలోని 'న్యూరో మానిటరింగ్' అనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం దోహదపడుతుంది. అయితే, ఈ చికిత్సలో నాడులకు మెదడు నుంచి అందే స్పందనలను తెలుసుకోవాలంటే రోగిని మెలకువతో ఉంచి సర్జరీ చేయాలి. అందువల్ల మిగతా సర్జరీల్లో లాగ రోగికి జనరల్ అనస్థీషియా ఇవ్వడం సాధ్యపడదు. కాబట్టి నొప్పి తెలియకుండా, రోగిని మెలకువగా ఉంచే ప్రత్యేకమైన మత్తు ఇంజెక్షన్లు ఇస్తారు. ఇలాచేసే సర్జరీని అవేక్ సర్జరీ అంటారు.న్యూరో మానిటరింగ్ సాయంతో ఆపరేషన్ థియేటర్‌లో ఉండే టెక్నీషియన్లు%ొ% సర్జరీ చేస్తున్నప్పుడు నాడుల స్పందనను గమనిస్తూ, ఏ చిన్న తేడా వచ్చినా వైద్యులను అప్రమత్తం చేస్తారు. దాంతో వైద్యులు నాడి దెబ్బతినకుండా ఎంతో జాగ్రత్తగా గడ్డను తొలగిస్తారు. నాడి దెబ్బతింటున్నది అని హెచ్చరికలు వస్తే, మరింత లోతుకు వెళ్లకుండా ఆగిపోతారు. మరీ ముఖ్యంగా ఇలాంటి గడ్డల కారణంగా నాడులు దెబ్బతిని ముఖాన్ని అందవిహీనంగా మార్చేసే పాక్షిక పక్షవాతానికి గురికాకుండా ఉండాలంటే ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ చికిత్సనే ఆశ్రయించాలి. మిగిలిపోయిన గడ్డను కీమోథెరపీ, రేడియేషన్లతో కరిగించవచ్చు. ఇలా జాగ్రత్త పడటం వల్ల నాడి సురక్షితంగా ఉండి, ముఖం యథాతథంగా ఉంటుంది. దాంతో జీవన నాణ్యత పెరుగుతుంది. అదే సమయంలో క్యాన్సర్ నుంచి పూర్తి విముక్తి దక్కుతుంది.

### గడ్డకు త్రీడి రూపం..

న్యూరో నేవిగేషన్ నేవిగేషన్ అంటే 'దారి చూపించడం'. మెదడు, దానిలో గడ్డ, అది పెరిగిన తీరు, మెదడులో అది చొచ్చుకువెళ్లిన దూరం, గడ్డవల్ల నాడుల మీద పడే ఒత్తిడి.. ఇవన్నీ కంటితో చూసి కనిపెట్టలేం! కానీ ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ చికిత్సా విధానంలోని న్యూరో నేవిగేషన్ మెదడు, గడ్డ, నాడులు%ొ% ఈ మూడిటిని మూడు కోణాల్లో స్పష్టంగా చూపిస్తుంది. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రాని రోజుల్లో వైద్యులు కేవలం తమ అనుభవాన్ని బట్టి గడ్డ పరిమాణాన్ని, ప్రదేశాన్ని అంచనా వేసి సర్జరీతో తొలగించేవారు. ఇలా చేయడం వల్ల నాడులు దెబ్బతినవచ్చు. గడ్డ ఎంతోకొంత మెదడులోనే మిగిలిపోవచ్చు. లేదంటే గడ్డను తొలగించే క్రమంలో నాడులకు నష్టం జరిగి పక్షవాతం కూడా రావచ్చు. కానీ, న్యూరో నేవిగేషన్‌తో నాడులకు ఏమాత్రం నష్టం జరగకుండా నేర్పుగా, సమూలంగా గడ్డను తొలగిస్తున్నారు.

### సత్వర స్కానింగ్..

మెదడులో అవసరమైనంత మేరకు గడ్డ తొలగించి కుట్లు వేసిన తర్వాత, ఎంఆర్ఐ పరీక్షలో మరికొంత క్యాన్సర్ గడ్డ మిగిలిపోయిందని తేలితే? ఆ గడ్డను తొలగించడం కోసం మరొక సర్జరీ చేయడం శ్రమ, ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అలాగని ఆ గడ్డను వదిలేస్తే అది తిరిగి పెరిగిపోయి ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి ఇలాంటి పొరపాట్లకు వీలు లేకుండా సర్జరీ చేస్తున్నప్పుడే, గడ్డను తొలగించి, తెరిచిన పుర్రెను మూయక ముందే ఎంఆర్ఐ స్కానింగ్ చేసే వెసులుబాటు ఈ ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ సర్జరీలో ఉంది. దీంతో అక్కడికక్కడే, అప్పటికప్పుడే గడ్డను పూర్తిగా తొలగించిందీ లేనిదీ తెలుసుకోవచ్చు. ఎంఆర్ఐ ఫలితాన్నిబట్టి గడ్డ ఇంకా మిగిలి ఉంటే వైద్యులు దాన్నికూడా సమూలంగా తొలగించి సర్జరీ ముగిస్తారు. దీనివల్ల క్యాన్సర్ నుంచి శాశ్వత విముక్తి కలుగుతుంది.

### ముదరక ముందే చికిత్స

క్యాన్సర్ అయినా, కాకపోయినా మెదడులో తలెత్తిన గడ్డలను తొలగించక తప్పదు. అయితే గడ్డ పరిమాణం పెరిగేకొద్దీ సమస్యలూ, నష్టం ఎక్కువవుతూ ఉంటాయి. కాబట్టి గడ్డ చిన్నదిగా ఉన్నప్పుడే త్వరపడాలి. చిన్నగడ్డ అయితే నరాలు దెబ్బతినకుండా ఉంటాయి. సర్జరీ తర్వాత క్యాన్సర్ నుంచి పూర్తిగా కోలుకునే అవకాశాలూ పెరుగుతాయి. క్యాన్సర్ తిరగబెట్టే పరిస్థితులూ తగ్గిపోతాయి. అలా కాకుండా గడ్డ పెద్దగా మారిన తర్వాత సర్జరీకి వెళ్తే ఎక్కువ నాడులకు నష్టం జరుగుతుంది. పైగా సర్జరీ తర్వాత కిమోథెరపీ, రేడియేషన్ అవసరం పెరుగుతుంది కూడా! ఇంకా క్యాన్సర్ తిరగబెట్టే ప్రమాదమూ ఎక్కువే.

### సర్జరీతో ఉపయోగాలు

మెదడులో గడ్డలను సమూలంగా తొలగించడంతోపాటు, ఎలాంటి దుష్ప్రభావాలకూ తావులేకుండా రోగికి నాణ్యమైన, మెరుగైన జీవితాన్ని అందించే ఉన్నతమైన చికిత్స ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్. ఈ సర్జరీతో మెదడులో గడ్డలను నూటికి నూరు శాతం తొలగించవచ్చు. అదే సమయంలో నాడులతోపాటు వాటినుంచి అవయవాలకు అందే స్పందనలను గమనిస్తూ, వాటిని కాపాడుకోవచ్చు. క్యాన్సర్ నుంచి శాశ్వత విముక్తి పొందవచ్చు. సర్జరీ నుంచి కోలుకునే సమయాన్నీ తగ్గించుకోవచ్చు. ఇన్ని ఉపయోగాలు మెదడులో గడ్డలను తొలగించే మరే ఇతర చికిత్సలోనూ ఉండవు.

### వెన్ను సమస్యలకు కూడా

పుట్టుకతో కొంతమంది పిల్లలకు వెన్ను తెరుచుకొని ఉంటుంది. మరికొందరికి వెన్నుపాము వంకరగా ఉంటుంది. తెరుచుకుని ఉన్న వెన్నును సర్జరీతో మూయడానికి కూడా ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ ఉత్తమ చికిత్సగా నిలుస్తుంది. ఇక వెన్నుపాము మధ్యలో ఉండే నాడుల సముదాయం దెబ్బతింటే అవయవాలు శాశ్వత పక్షవాతానికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, ఈ నాడులకు మెదడు నుంచి స్పందనల ప్రసారాన్ని గమనిస్తూ సర్జరీ చేయవలసి ఉంటుంది. ఈ వెసులుబాటు ఇంట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ విధానంలోనే ఉంది. అలాగే వంకరగా ఉన్న వెన్నుపూసలను సరిచేసే (స్కోలియాసిస్), వెన్ను నిటారుగా మార్చడానికి కూడా ఈ విధానాన్ని ఆశ్రయించవచ్చు. వెన్నులోని నాడులు దెబ్బ తినకుండా సురక్షితంగా ఉండేలా జాగ్రత్తపడుతూ, వెన్నును సరిచేయడం ఈ విధానంతోనే సాధ్యం. అంతేకాకుండా, వెన్నుపాములో గడ్డలను తొలగించడానికి కూడా ఈ విధానమే శ్రేయస్కరం.

### యశోదా ఆస్పత్రిలోనే..

ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ సదుపాయం దక్షిణ భారతదేశం మొత్తంలో ఒక్క సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలోనే అందు బాటులో ఉంది. ఈ పరికరాలను ఉపయోగించాలంటే శిక్షణ పొందిన మెరుగైన సాంకేతిక నిపుణులు అవసరం. ఇలాంటి ట్రెయిన్డ్ అనస్థీషియన్లు యశోదా ఆస్పత్రిలో పనిచేస్తున్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతం చేయండి

జేవీవీ జిల్లా సహాధ్యక్షులు అబ్దుల్ లతీఫ్



**ప్యాపిలి, ఆగస్టు 22 (సీమ కిరణం న్యూస్):** ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుగానే ఈ ఏడాది కూడా చెకుముకి సైన్స్ సంబరాలకు రాష్ట్ర విద్యాశాఖ అనుమతి ఇచ్చిందని జన విజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా సహాధ్యక్షులు అబ్దుల్ లతీఫ్ తెలిపారు. ప్యాపిలి మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ముఖ్యంగా సైన్స్ ఉపాధ్యాయులు 8, 9, 10వ తరగతుల విద్యార్థినీ, విద్యార్థులందరితో చెకుముకి సైన్స్ పరీక్షలు రాయించాలని కోరారు. ఈ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పోటీతత్వం పెంపొందడంతో పాటు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నెల 27 నుంచి 31వ తేదీలోపు అన్ని పాఠశాలల్లో పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షలు నిర్వహించి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం జలదుర్గం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశాల అనంతరం పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు రేణుక, ఉపాధ్యాయులతో కలిసి చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాగమద్ది, విజయభాస్కర్, ఆంజనేయ ప్రసాద్, సంజీవరెడ్డి, శివకేశవులు, శివప్రసాద్, మహబూబ్ బాషా, మల్లేశ్, మనోహర్, గోపాల్ కృష్ణ, మాబు సుబహాన్, ఆదినారాయణ, సద్దాం, సుధాకర్, ఫర్జానా, అశ్విని, భారతి బాయ్, వరలక్ష్మి, యశోద తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల




**డోన్ టౌన్, ఆగస్టు 22,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజలందరూ తమ కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు,విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## శక్తి యాప్ పై మహిళలకు ప్రత్యేక అవగాహన సదస్సు




**డోన్ టౌన్, ఆగస్టు 22,(సీమ కిరణం న్యూస్):** డోన్ సబ్ డివిజనల్ శక్తి టీం ఆధ్వర్యంలో శనివారం స్థానిక పాత బస్టాండ్, గాంధీ సర్కిల్ మహిళలకు - ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ, - డోన్ డీఎస్పీ శ్రీనివాసులు ఉత్తర్వుల మేరకు, డోన్ టౌన్ సీఐ ఇంతియాజ్ బాషా పర్యవేక్షణలో శక్తి టీం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా పట్టణ సీఐ మాట్లాడుతూ.. సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అత్యాచారాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ విశిష్టతను వివరించారు. ఎవరైనా మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే వెంటనే అత్యవసర నంబర్లు 112,100కు ఫోన్ చేయాల న్నారు. చిన్న పిల్లలపై వేధింపులు లేదా బాల్య వివాహాల గురించి తెలిస్తే 1098 నంబరుకు సమాచారం అందించాలని కోరారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, మోసపోతే 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలన్నారు. మొబైల్ ఫోన్లకువచ్చే తెలియని యాప్ ఫైల్స్ (ఏపీకె ఫైల్స్), నకిలీ మెసేజ్ లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని మహిళలకు అవగాహన కల్పించారు.

## డోన్ లో ట్రాఫిక్ నియంత్రణకు పై పరిశీలన






**డోన్ టౌన్, ఆగస్టు 22,(సీమ కిరణం న్యూస్):** డోన్ లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పట్టణ సి. ఐ ఇంతియాజ్ బాషా, మున్సిపల్ కమిషనర్ నరేశ్రరెడ్డి ప్రధాన రహదారులు, కూడళ్లను పరిశీలించారు. రద్దీ ప్రాంతాలను గుర్తించి పార్కింగ్ క్రమబద్ధీకరణ, ఆక్రమణల తొలగింపు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు. ప్రజలు, వ్యాపారులు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా పోలీసు, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయనున్నట్లు తెలిపారు.

## తగ్గిన కార్ల అమ్మకాలు మారుతి లాభాల స్పీడ్‌కు బ్రేక్


క్యూ2లో 18 శాతం తగ్గి రూ.3,102 కోట్లకు పరిమితం



మారుతి సుజుకీ లాభాల స్పీడ్‌కు బ్రేక్‌పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,102 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది రూ.3,786 కోట్లతో పోలిస్తే 18 శాతం తగ్గింది. ఇండెక్సేషన్ ప్రయోజనాలను ఉపసంహరించుకోవడంతోపాటు డెట్ మ్యూచువల్ ఫండ్లపై దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్ను రేట్లలో మార్పుల కారణంగా లాభాలపై ప్రతికూల ప్రభావం చూపాయని కంపెనీ చైర్మన్ ఆర్‌సీ భార్గవ వెల్లడించారు. రూ.10 లక్షల లోపు ధర కలిగిన వాహన విక్రయాలు తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తున్నదని, దేశీయ వాహన విక్రయాల్లో 80 శాతానికిపైగా వాటా వీటిదేనన్నారు. ఆదాయంలోనూ నిరాశే ఎదురైంది. ఏడాది క్రితం రూ.37,339 కోట్లుగా ఉన్న కంపెనీ ఆదాయం ఈసారికిరూ.37,449 కోట్లకే పెరిగింది.

## నష్టాలతో ప్రారంభమై లాభాలతో ముగిశాయి

సెన్సెక్స్ 364, నిఫ్టీ 128 పాయింట్ల లాభం




దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. ప్రారంభంలో భారీగా నష్టపోయిన సూచీలు.. బ్యాంకింగ్, చమురు రంగ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. 600 పాయింట్ల నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్.. ఒక దశలో 79,500 పాయింట్ల దిగువకు పడిపోయింది. ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలకుతోడు బ్యాంకింగ్, క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గడంతో 363.99 పాయింట్లు లాభపడి 80,369.03 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ 127.70 పాయింట్లు ఎగబాకి 24,466.85 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు ఆశాజనకంగా ఉండటం, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో తిరిగి సూచీలు లాభాల్లోకి రాగలిగాయి. ఎస్బీఐ షేరు అత్యధికంగా 5 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ షేర్లు లాభాల్లో ముగిశాయి. మారుతి, టాటా మోటర్స్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రాలు నష్టపోయాయి. బ్యాంకింగ్ రంగ సూచీ అత్యధికంగా 2.20 శాతం లాభపడగా, ఆర్థిక సేవలు 2 శాతం, రియల్టీ 1.46 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.28 శాతం, యుటిలిటీ 1.26 శాతం పెరిగాయి.

## ఓలా ఎస్1పై 25 వేల రాయితీ



దేశంలో అతిపెద్ద ఈవీ తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్.. కొనుగోలుదారులకు దీపావళి ధమాకాను అందించింది. తన బాస్ ఆఫర్లలో భాగంగా ఎస్1 స్కూటర్‌పై రూ.25 వేల వరకు డిస్కౌంట్‌తోపాటు రూ.30 వేల వరకు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. దీంట్లో ఫైనాన్స్ ఆఫర్లు, సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్, చార్జింగ్ క్రెడిట్స్‌తో పాటు ఇంకా ఇతరవి ఉన్నాయి. 72 గంటల పాటు అక్టోబర్ 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉండనున్నది. బాస్ ప్రచారంలో భాగంగా ఓలా ఎస్1 స్కూటర్ రూ.74,999 ప్రారంభ ధరకే అందిస్తున్నది. దీంతోపాటు రూ.25 వేల వరకు డిస్కౌంట్ కల్పిస్తున్న సంస్థ మరో రూ.30 వేల ప్రయోజనాలు అందిస్తున్నది. అలాగే రూ.7 వేల విలువైన ఎనిమిదేండ్లు లేదా 80 వేల కిలోమీటర్లు వ్యారెంటీ, ఎంపిక చేసిన క్రెడిట్ కార్డు ఈఎంఐలపై రూ.5 వేల వరకు ఫైనాన్స్ ఆఫర్లు, రూ.6 వేల విలువైన ఉచితంగా మూవీఓఎస్ం, రూ.7 వేల విలువైన చార్జింగ్ క్రెడిట్, ఎక్స్చేంజ్ ఆఫర్ కింద మరో రూ.5 వేలు ఇస్తున్నది. ప్రీమియం ఆఫర్లలో భాగంగా రూ.1,14,999కే ఎస్1 ప్రొ, రూ.1,07,499కే ఎస్1 ఎయిర్‌లను విక్రయిస్తున్నది.

## ప్రారంభ నష్టాల నుంచి రికవరీ
## స్వల్ప లాభాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ప్రారంభ నష్టాల నుంచి కోలుకున్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 369.99 పాయింట్ల లబ్ధితో 80,369.03 పాయింట్ల వద్ద ముగిసింది. మరోవైపు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 127.70 పాయింట్లు పుంజుకుని 24,466.85 పాయింట్ల వద్ద స్థిర పడింది. ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్బీఐ షేర్ ఐదు శాతం పుంజుకున్నది. మారుతి సుజుకి ద్వితీయ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు ఇన్వెస్టర్లు, మార్కెట్ల అంచనాలను మిస్ కావడంతో మంగళవారం 6.42 శాతం నష్టపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ-50లో 31 షేర్లు లాభాలు గడించాయి. భారతీయ స్టేట్ బ్యాంక్, భారత్ ఎలక్ట్రానిక్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్బీఐ లైఫ్, ఎచిర్ మోటార్స్ 0.5 శాతం లాభ పడ్డాయి. మరోవైపు మారుతి సుజుకి, టాటా మోటార్స్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హీరో మోటో కార్ప్, సన్ ఫార్మా సహా 19 స్టాక్స్ 4.16 శాతం వరకూ నష్టపోయాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 0.92 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.76 శాతం పుంజుకున్నాయి. స్టాక్ మార్కెట్లు పుంజుకోవడానికి బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్ స్టాక్స్ దన్నుగా నిలిచాయి. నిఫ్టీ ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌యూ) ఇండెక్స్ 3.64 శాతం, నిఫ్టీ బ్యాంక్ 2.07, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ 1.53 శాతం, నిఫ్టీ ఫైనాన్సియల్ సర్వీసెస్ 2.08 శాతం లాభ పడ్డాయి. మరోవైపు ఆటో, ఫార్మా, ఐటీ, ఎఫ్ఎంసీజీ, హెల్త్ కేర్ ఇండెక్సులు మంగళవారం నష్టపోయాయి.సోమవారం సైతం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 602.75 పాయింట్లు పుంజుకుని 80,005.04 పాయింట్లు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 158.35 పాయింట్ల లబ్ధితో 24,380.80 పాయింట్ల వద్ద స్థిర పడ్డాయి.

# అమ్మకాలు అంతంతే



### మార్కెట్‌లో కనిపించని ధనత్రయోదశి ఉత్సాహం
### పుంజుకోని బంగారం, వెండి విక్రయాలు
### కస్టమర్లు లేక వెలవెలబోయిన నగల దుకాణాలు
### అధిక ధరలు దెబ్బతీశాయన్న వ్యాపారులు

ముంబై, అక్టోబర్ 29 : బంగారం, వెండి దుకాణాల్లో ఈసారి ధనత్రయోదశి సందడి పెద్దగా కనిపించలేదు. మంగళవారం ఉదయం ఆరంభం నుంచే నీరసంగా మొదలైన వ్యాపారం.. రాత్రిదాకా అంతంతమాత్రంగానే సాగింది. దీంతో అధిక ధరలు కొనుగోళ్లకు అడ్డంకిగా మారాయన్న అభిప్రాయాలు నగల వర్తకుల నుంచి వినిపించాయి. ఈ క్రమంలోనే గత ఏడాదితో పోల్చితే ఈసారి సేల్స్ 10 శాతం పడిపోవచ్చని అంటున్నారు. నిరుడు ధనత్రయోదశికి ఉన్న ధరతో ప్రస్తుత ధరను చూస్తే 33 శాతం ఎగిసినట్టు గుర్తుచేస్తున్నారు. నాడు (నవంబర్ 11, 2023) తులం 24 క్యారెట్ గోల్డ్ రూ.61,200 పలికింది. ఇప్పుడు రూ.81,400గా ఉన్నది. ఏడాది కాలంలో రూ.20,200 పెరుగుదల చోటుచేసుకున్నది. కాగా, ఏటా దీపావళికి రెండు రోజుల ముందు వచ్చే ఈ ధనత్రయోదశి రోజున బంగారం, వెండి, వజ్రాలు, ఇతరత్రా విలువైన లోహాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తే శుభం కలుగుతుందని అందరి (ముఖ్యంగా హిందువులు) నమ్మకం. అందుకే జ్యుయెల్లరీ మార్కెట్‌లో ఈ రోజుకు చాలా ప్రత్యేకత ఉంటూ వస్తున్నది.

**బాగుంది కానీ..**

ఈసారి ధనత్రయోదశి అమ్మకాలు గతంతో చూస్తే 10 శాతం తక్కువగా నమోదు కావచ్చని అఖిల భారత రత్నాలు, ఆభరణాల మండలి చైర్మన్ సైయం మెహ్రా అంటున్నారు. అయితే బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటా 11నిమిషాలదాకా ధనత్రయోదశి ముహూర్తం ఉన్నందున అమ్మకాలు పెరుగుతాయన్న విశ్వాసాన్నే మెహ్రా వ్యక్తం చేస్తున్నారు. అలాగే అధిక ధరల నేపథ్యంలో పరిమాణంపరంగా సేల్స్ తగ్గినా.. విలువపరంగా 20 శాతం ఎక్కువగా నమోదు కావచ్చన్నారు. 2, 3, 4, 5, 8 గ్రాముల బంగారు నాణేలతోపాటు గొలుసులు, చెవి కమ్మలు, బ్రేస్‌లెట్ల వంటి తేలికపాటి నగలకు గిరాకీ కనిపిస్తున్నట్టు చెప్పారు. మరోవైపు రికార్డుస్థాయి ధరలు వ్యాపారావకాశాలను దెబ్బతీశాయని, అందుకే మార్కెట్‌లోకి కస్టమర్లు పెద్దగా రాలేదని జ్యుయెల్లర్స్ చెప్తున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా తులం పుత్తడి ధర గత వారం రూ.81,500 తాకడం గమనార్హం. సోమవారం రూ.400 తగ్గినా.. సేల్స్‌ను అది పెంచలేకపోయింది. నిజానికి దేశంలోకి వచ్చే పసిడి దిగుమతులపై ఇటీవల కేంద్ర ప్రభుత్వం తగ్గించిన సుంకాలు.. అమ్మకాలను పెంచుతాయన్న అభిప్రాయాలు వినిపించాయి. ఈ క్రమంలోనే 99.9 స్వచ్ఛత కలిగిన 24 క్యారెట్ గోల్డ్‌కు ఈసారి డిమాండ్ బాగానే ఉంటుందని ఎంఎంటీసీ-పీఏఎంపీ కూడా అంచనా వేసింది.

**రూ.60,000 కోట్లు..**

ధనత్రయోదశికి బంగారం, వెండి తదితర విలువైన లోహాల కొనుగోళ్లేగాక వాహనాలు, గృహాలు, ఇతరత్రా విలువైన గృహోపకరణాల అమ్మకాలూ జోరుగా సాగుతాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది ధనత్రయోదశి విక్రయాల విలువ దేశవ్యాప్తంగా రూ.60,000 కోట్లుగా ఉండొచ్చని అఖిల భారత వర్తకుల సమాఖ్య (సీఏఐటీ) అంచనా వేస్తున్నది. ఇందులో బంగారం వాటానే రూ.20,000 కోట్లుగా ఉంటుందని, వెండి అమ్మకాలు రూ.2,500 కోట్లుగా ఉంటాయని సీఏఐటీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ అంటున్నారు. వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు, స్మార్ట్ టెలివిజన్లు, మొబైల్ ఫోన్లు, మిక్సర్-గ్రైండర్లు, మైక్రోవేవ్ అవెన్లు, ఏసీలు ఇలా అన్నింటికీ గిరాకీ ఉంటుందని చెప్తున్నారు.

**మళ్లీ పెరిగిన బంగారం ధర**

బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. సోమవారం రికార్డు స్థాయిల నుంచి తగ్గిన గోల్డ్ రేట్లు.. మంగళవారం తిరిగి పుంజుకున్నాయి. దీంతో ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ పుత్తడి విలువ రూ.300 పెరిగి రూ.81,400 పలికింది. ఇది శనివారం నమోదైన ఆల్‌టైమ్ హై రూ.81,500కు సమీప స్థాయి కావడం గమనార్హం. మరోవైపు వెండి ధర కిలో రూ.200 ఎగిసి రూ.99,700 వద్ద ఆగింది. పారిశ్రామిక, నాణేల తయారీదారుల నుంచి వచ్చిన డిమాండ్ కలిసొచ్చిందంటూ వ్యాపార సరళిని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కాగా, నిరుడు ధనత్రయోదశి రోజున కిలో వెండి రూ.74,000 పలికింది. దీంతో ఏడాదిలో రేట్లు 35 శాతం పెరిగినైట్టెంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం ధర రూ.80,450గా, 22 క్యారెట్ రూ.73,750గా ఉన్నాయి. రూ.650, 600 చొప్పున పెరుగుదల కనిపించింది.

# 10 నిమిషాల్లో మీ ఇంటికే బంగారం ధనత్రయోదశికి బంపరాఫర్

ధన త్రయోదశి ఏటా దీపావళి ముందు వచ్చే ఈ ధన త్రయోదశిని దేశవ్యాప్తంగా హిందువులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుంటారు. ధన త్రయోదశి లక్ష్మీదేవికి ఎంతో ప్రీతికరమైన రోజుగా భావిస్తారు. ఈ పండగ రోజున బంగారం కొనుగోలు చేయడం వలన ఇంటికి శుభం కలుగుతుందని, శ్రేయస్సు చేకూరుతుందని విశ్వాసం. అందుకే ప్రస్తుతం బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఉన్నప్పటికీ ఒక్క గ్రామైనా సరే కొనేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. కుదరని వాళ్లు వెండి ఇతర వస్తువులను కొనుగోలు చేసి ఇంట్లో లక్ష్మీదేవికి వద్ద ఉంచి పూజ చేస్తారు. అయితే, ఈ ధన త్రయోదశికి బంగారం దుకాణంకు వెళ్లకుండానే పది నిమిషాల్లో మనకు అవసరమైన బంగారు, వెండి నాణేలను ఇంటి వద్దకే తెప్పించుకోవచ్చు. అదెలా అంటారా.. క్విక్ కామర్స్ సంస్థలు బ్లింకిట్, బిగ్ బాస్కెట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెప్టో ద్వారా. ఇవి ఈ దీపావళికి బంగారు, వెండి నాణేలను ఇంటి వద్దకే.. అది కూడా మనం ఆర్డర్ చేసిన పది నిమిషాల్లోనే డెలివరీ చేసేందుకు ముందుకొచ్చాయి. ఇందుకోసం ఆయా సంస్థలు పలు జువెల్లరీ సంస్థలతో భాగస్వామ్యంతో డెలివరీ చేసేందుకు సిద్ధమయ్యాయి.

**బ్లింకిట్..**

బ్లింకిట్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, జోయాలుక్కాస్ సంస్థల భాగస్వామ్యంతో వెండి, బంగారు నాణేలను పది



నిమిషాల్లోనే డెలివరీ చేయనుంది. ఈ విషయాన్ని బ్లింకిట్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో అల్బిందర్ ధిండ్సా ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ మేరకు ధన త్రయోదశి శుభాకాంక్షలు తెలిపారు. మలబార్, జోయాలుక్కాస్, %వీమీజ% వంటి విశ్వసనీయ బ్రాండ్‌ల నుండి వెండి (10గ్రా), గోల్డ్ (1గ్రా, 0.5గ్రా) నాణేలను డెలివరీ చేయనున్నట్లు వెల్లడించారు.

**బిగ్ బాస్కెట్..**

టాటా బ్రాండ్ తనిష్క్ జువెల్లరీ భాగస్వామ్యంతో బిగ్ బాస్కెట్ పలు నగరాల్లో ఈ సేవలను అందిస్తోంది. గోల్డ్, సిల్వర్ కాయిన్స్‌ని ఈ పండగ సీజన్‌లో ఇంటికి డెలివరీ చేస్తోంది. దుకాణాలకు వెళ్లకుండానే 999.9 ప్యూరిటీతో లక్ష్మీ గణేశ్ వెండి నాణేలు, 22 క్యారెట్ల గ్రాము విలువైన గోల్డ్ కాయిన్‌తోపాటు లక్ష్మి మోటిఫ్‌తో ఉన్న గ్రాము బంగారు నాణేన్ని కూడా డెలివరీ చేసేందుకు సిద్ధమైంది.

**స్విగ్గీ ఇన్‌స్టామార్ట్..**

స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ముత్తూట్ ఎగ్జిమ్, జార్ భాగస్వామ్యంతో కస్టమర్లకు ఈ సేవలు అందిస్తోంది. స్విగ్గీ ద్వారా.. 0.1 గ్రా, 0.25 గ్రా, 0.5 గ్రా, 1 గ్రా బరువుతో జార్ 24 క్యారెట్ గోల్డ్ కాయిన్స్‌ను కస్టమర్లు కొనుగోలు చేయొచ్చు. ఇక ముత్తూట్ ఎగ్జిమ్ 24 క్యారెట్ల గ్రాము గోల్డ్ కాయిన్ అందిస్తోంది. మలబార్ నుంచి 24 క్యారెట్ల గోల్డ్ కాయిన్ (1 గ్రా), 5 గ్రా, 11.66 గ్రా, 20 గ్రాముల ఎంపికతో 999 స్వచ్ఛమైన వెండి నాణేలను స్విగ్గీ ద్వారా కొనుగోలు చేయొచ్చు.

**జెప్టో..**

జెప్టో తన కస్టమర్లకు 24 క్యారెట్ల 999 ప్యూర్ సిల్వర్ కాయిన్ (10 గ్రా)తో పాటు 0.1 గ్రా, 0.5 గ్రా, 1 గ్రా బరువుతో 24 క్యారెట్ల బన్యన్ ట్రీ గోల్డ్ కాయిన్‌ను కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పిస్తోంది. ఇక మలబార్ 24 క్యారెట్ల రోజ్ గోల్డ్ కాయిన్ (0.5 గ్రా), 24 క్యారెట్ల లక్ష్మీ గోల్డ్ కాయిన్ (1 గ్రా), 999 ప్యూర్ లక్ష్మీ గణేష్ సిల్వర్ కాయిన్ (10 గ్రా)తో సహా మరికొన్నింటిని జెప్టో ద్వారా ఆన్‌లైన్ డెలివరీ చేస్తోంది. ఇంకెందుకు ఆలస్యం ఆయా సంస్థల ద్వారా మీరు కూడా ఈ ధనత్రయోదశికి గోల్డ్, సిల్వర్ కాయిన్స్‌ను ఇంటి వద్దకే తెప్పించుకోండి.


# ఎలక్ట్రిక్ కార్లలో పంచ పాండవులు ఇవే రేంజ్, స్పీడ్, కెపాసిటీలో వీటికివే సాటి








దేశంలోని రహదారులపై ఎలక్ట్రిక్ కార్ల పరుగులు ఊపందుకున్నాయి. వాటి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ప్రముఖ కార్ల తయారీ సంస్థలన్నీ ఈ విభాగంలో తమ ఉత్పత్తులను ప్రారంభించాయి. పెట్రోలు, డీజిల్ తో నడిచే వాహనాలతో పోల్చితే వీటికి ఖర్చు చాలా తక్కువగా ఉంటుంది. అలాగే పర్యావరణానికి నష్టం వాటిల్లదు. దీంతో చాలామంది ఎలక్ట్రిక్ కార్ల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే వాటి ధర, రేంజ్ విషయంలో అనేక సందేహాలు కలుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో ఐదు మంచి ఎలక్ట్రిక్ కార్ల గురించి తెలుసుకుందాం. వాటి ధర, ప్రత్యేకతలు, ఇంజిన్ సామర్థ్యం, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి. దేశంలో అత్యంత చిన్నదైన, తక్కువ ధరలో లభిస్తున్న ఎలక్ట్రిక్ కారు ఎంజీ కామెట్. ఈ కారు కేవలం 2.9 మీటర్ల పొడవు, 1.5 మీటర్ల వెడల్పు, 1.6 మీటర్ల ఎత్తు మాత్రమే ఉంటుంది. పట్టణ ట్రాఫిక్ లో సులభంగా నడపడంతో పాటు చిన్న ప్రదేశాల్లో కూడా ఈజీగా పార్కింగ్ చేసుకోవచ్చు. దీనిలోని 17.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ని ఒక్కసారి పూర్తిగా చార్జింగ్ చేస్తే దాదాపు 230 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. దీనికి డీసీ ఫాస్ట్ చార్జింగ్ సదుపాయం లేదు. టైప్ 2 ఏసీ చార్జర్ తో సుమారు ఐదు గంటల్లో 80 శాతం చార్జింగ్ అవుతుంది. దీని మోటారు నుంచి 41 బీహెచ్ పీ, 110 ఎన్ఎం టార్క్ విడుదల అవుతుంది. ఎంపీ కామెట్ కారు ధర రూ.6.9 లక్షలు. దేశంలో అత్యంత చిన్నదైన, తక్కువ ధరలో లభిస్తున్న ఎలక్ట్రిక్ కారు ఎంజీ కామెట్. ఈ కారు కేవలం 2.9 మీటర్ల పొడవు, 1.5 మీటర్ల వెడల్పు, 1.6 మీటర్ల ఎత్తు మాత్రమే ఉంటుంది. పట్టణ ట్రాఫిక్ లో సులభంగా నడపడంతో పాటు చిన్న ప్రదేశాల్లో కూడా ఈజీగా పార్కింగ్ చేసుకోవచ్చు. దీనిలోని 17.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ని ఒక్కసారి పూర్తిగా చార్జింగ్ చేస్తే దాదాపు 230 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. దీనికి డీసీ ఫాస్ట్ చార్జింగ్ సదుపాయం లేదు. టైప్ 2 ఏసీ చార్జర్ తో సుమారు ఐదు గంటల్లో 80 శాతం చార్జింగ్ అవుతుంది. దీని మోటారు నుంచి 41 బీహెచ్ పీ, 110 ఎన్ఎం టార్క్ విడుదల అవుతుంది. ఎంపీ కామెట్ కారు ధర రూ.6.9 లక్షలు. టాటా టియాగో అత్యంత అందుబాటు ధరలో ఉంటే కారుగా పేరు పొందింది. దీని ధర రూ.7.9 లక్షల నుంచి మొదలవుతుంది. మీడియం రేంజ్ (ఎంఆర్), లాంగ్ రేంజ్ (ఎల్ఆర్) అనే రకాల మోడళ్లలో తీసుకువచ్చారు. ఎంఆర్ లో 19.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. ఈ మోడల్ 257 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. ఎల్ఆర్ మోడల్ లో 24 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ అమర్చారు. ఒక్కసారి చార్జింగ్ చేసుకుంటే 315 కిలోమీటర్లు పరుగులు పెడుతుంది. 15ఏ చార్జర్ తో సుమారు 9 గంటల్లో 80




శాతం వరకూ చార్జింగ్ చేసుకోవచ్చు. అదే డీసీ చార్జర్ తో గంటలోనే పూర్తవుతుంది. టాటా టియాగో అత్యంత అందుబాటు ధరలో ఉంటే కారుగా పేరు పొందింది. దీని ధర రూ.7.9 లక్షల నుంచి మొదలవుతుంది. మీడియం రేంజ్ (ఎంఆర్), లాంగ్ రేంజ్ (ఎల్ఆర్) అనే రకాల మోడళ్లలో తీసుకువచ్చారు. ఎంఆర్ లో 19.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. ఈ మోడల్ 257 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. ఎల్ఆర్ మోడల్ లో 24 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ అమర్చారు. ఒక్కసారి చార్జింగ్ చేసుకుంటే 315 కిలోమీటర్లు పరుగులు పెడుతుంది. 15ఏ చార్జర్ తో సుమారు 9 గంటల్లో 80 శాతం వరకూ చార్జింగ్ చేసుకోవచ్చు. అదే డీసీ చార్జర్ తో గంటలోనే పూర్తవుతుంది. సెట్రోయిన్ ఈ-సీ3 కారులో 29.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు 320 కిలోమీటర్లు నడుస్తుంది. నాలుగు స్పీకర్లు, 10.2 అంగుళాల టచ్ స్క్రీన్, ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే కోసం వైర్ లైస్ సపోర్టు తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. మోటారు నుంచి 76 బీహెచ్ పీ, 143 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి అవుతుంది. 15 ఏ చార్జర్ తో దాదాపు 10 గంటలలో పూర్తి చార్జింగ్ చేసుకోవచ్చు. డీసీ ఫాస్ట్ చార్జర్ ను ఉపయోగిస్తే గంటలోనే పూర్తవుతుంది. ఈ ఎలక్ట్రిక్ కారు రూ.11.70 లక్షలకు అందుబాటులో ఉంది. సెట్రోయిన్ ఈ-సీ3 కారులో 29.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. ఒక్కసారి చార్జింగ్ చేస్తే దాదాపు 320 కిలోమీటర్లు నడుస్తుంది. నాలుగు స్పీకర్లు, 10.2 అంగుళాల టచ్ స్క్రీన్, ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే కోసం వైర్ లైస్ సపోర్టు తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. మోటారు నుంచి 76 బీహెచ్ పీ, 143 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి అవుతుంది. 15 ఏ చార్జర్ తో దాదాపు 10 గంటలలో పూర్తి చార్జింగ్ చేసుకోవచ్చు. డీసీ ఫాస్ట్ చార్జర్ ను ఉపయోగిస్తే గంటలోనే పూర్తవుతుంది. ఈ ఎలక్ట్రిక్ కారు రూ.11.70 లక్షలకు అందుబాటులో ఉంది. టాటా పంచ్ ఎలక్ట్రిక్ కారు రెండు రకాల బ్యాటరీ ప్యాక్ లలో అందుబాటులోకి వచ్చింది. 25 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ 315 కిలోమీటర్లు, 36 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ 421 కిలోమీటర్ల రేంజ్ ఇస్తాయి. సిటీ, ఎకో, స్పోర్ట్ అనే మూడు రకాల




మోడ్ లలో ఆకట్టుకుంటోంది. దీనిలో మొదటి సారిగా యాక్టి.ఈవీ అనే ఆర్కిటెక్చర్ ను ఉపయోగించారు. దీని గ్రౌండ్ క్లియరెన్స్ 190 ఎంఎం ఉండడంతో పట్టణ రహదారులతో పాటు ఎత్తయిన పర్వతాల రోడ్లపై కూడా సునాయాసంగా ప్రయాణం చేయవచ్చు. ఈ కారు ధర రూ.10.9 లక్షలు. టాటా పంచ్ ఎలక్ట్రిక్ కారు రెండు రకాల బ్యాటరీ ప్యాక్ లలో అందుబాటులోకి వచ్చింది. 25 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ 315 కిలోమీటర్లు, 36 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ 421 కిలోమీటర్ల రేంజ్ ఇస్తాయి. సిటీ, ఎకో, స్పోర్ట్ అనే మూడు రకాల మోడ్ లలో ఆకట్టుకుంటోంది. దీనిలో మొదటి సారిగా యాక్టి.ఈవీ అనే ఆర్కిటెక్చర్ ను ఉపయోగించారు. దీని గ్రౌండ్ క్లియరెన్స్ 190 ఎంఎం ఉండడంతో పట్టణ రహదారులతో పాటు ఎత్తయిన పర్వతాల రోడ్లపై కూడా సునాయాసంగా ప్రయాణం చేయవచ్చు. ఈ కారు ధర రూ.10.9 లక్షలు. ఎలక్ట్రిక్ కారు కొనుగోలు చేయాలనుకునే వారికి టాటా టిగోర్ మంచి ఎంపిక. ఈ కారును ఒక్కసారి చార్జింగ్ చేస్తే 315 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. 26 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్, ఫోర్ స్టార్ గ్లోబల్ ఎన్ సీఏపీ భద్రతా రేటింగ్ దీని ప్రత్యేకతలు. సాధారణ 15 ఏ చార్జర్ ను ఉపయోగించి సుమారు 9 గంటలలో పది శాతం నుంచి 80 శాతం చార్జింగ్ చేసుకోవచ్చు. అదే డీసీ చార్జర్ తో కేవలం ఒక గంటలో పూర్తవుతుంది. అలాగే మోటారు నుంచి 73 బీహెచ్ పీ, 170 ఎన్ ఎం గరిష్ట టార్క్ విడుదల అవుతుంది. ఈ కారు రూ.12.50 లక్షలకు అందుబాటులో ఉంది. ఎలక్ట్రిక్ కారు కొనుగోలు చేయాలనుకునే వారికి టాటా టిగోర్ మంచి ఎంపిక. ఈ కారును ఒక్కసారి చార్జింగ్ చేస్తే 315 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. 26 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్, ఫోర్ స్టార్ గ్లోబల్ ఎన్ సీఏపీ భద్రతా రేటింగ్ దీని ప్రత్యేకతలు. సాధారణ 15 ఏ చార్జర్ ను ఉపయోగించి సుమారు 9 గంటలలో పది శాతం నుంచి 80 శాతం చార్జింగ్ చేసుకోవచ్చు. అదే డీసీ చార్జర్ తో కేవలం ఒక గంటలో పూర్తవుతుంది. అలాగే మోటారు నుంచి 73 బీహెచ్ పీ, 170 ఎన్ ఎం గరిష్ట టార్క్ విడుదల అవుతుంది. ఈ కారు రూ.12.50 లక్షలకు అందుబాటులో ఉంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com